క్లుప్తంగా

సుంకులమ్మదేవి ఉత్సవాలు ప్రారంభం



అలంకరణలో అమ్మవారు

కణేకల్లు: మండలంలోని మాల్యం గ్రామంలో సుంకులమ్మదేవి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి గంగపూజ, గణపతి పూజ, క్షీరాభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం అర్చన, మహా మంగళారతి పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం పుణ్యాహ వచనం, నవగ్రహపూజ, లక్ష్మీగణపతి హోమము, పూర్ణాహుతి నివేదన చేసి 10 గంటలకు సంప్రదాయంగా మడుగుతేరు లాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 3.30కు అమ్మవారి రథోత్సవం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

నేడు గోవిందవాడలో మెట్టు పర్యటన

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం 3 గంటలకు ఏపీఐఐసీ చైర్మన్, రాయదుర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పర్యటిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు గురువారం తెలిపారు. గోవిందవాడ గ్రామంలో ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేయనున్నారు. అలాగే గోవిందవాడ ఎస్సీ కాలనీ నుంచి వైఎస్సార్ విగ్రహం వరకూ ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం వైఎస్సార్ విగ్రహం నుంచి వేప మాను కట్ట వరకూ 400 కుటుంబాల ఇంటికి రాను పోనూ రస్తా కోసం విరాళం ఇచ్చిన దాతల శిలాఫలకం ఆవిష్కరణ చేస్తారన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

అబద్ధాల కోరు చంద్రబాబును నమ్మొద్దు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేత మెట్టు విశ్వనాథరెడ్డి

రాయదుర్గంటౌన్: పేదలకు ఏనాడూ మంచి చేయని అపద్ధాల కోరు చంద్రబాబును నమ్మి ప్రజలు మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలతో పేదలకు మరింత మంచి జరగాలంటే రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలసి గురువారం పట్టణంలోని 3వ వార్డులో ఆయన ఇంటింటా పర్యటించి 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. పొత్తులు పెట్టుకుని ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా 2024 ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీదే విజయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వైస్ చైర్మన్ వలిబాషా, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, ఫకృద్దీన్, మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, నిజాముద్దీన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.


ఆర్టీసీ లక్కీ డిప్ విజేతలు వీరే..



విజేతలను ప్రకటిస్తున్న డీఎం సురేష్‌కుమార్

రాయదుర్గంటౌన్: ఆర్టీసీ పట్ల ప్రయాణికులను ప్రోత్సహిస్తూ రాయదుర్గం నుంచి ఉరవకొండ రూట్‌లో నిర్వహించిన లక్కీడిప్ కార్యక్రమంలో భాగంగా గురువారం విజేతలను ప్రకటించారు. ఆర్టీసీ డీఎం సురేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రయాణికుల సమక్షంలో లక్కీడిప్ తీశారు. మొదటి బహుమతి పి.దాదాపీర్ (చిన్నముస్టూరు), రెండో బహుమతి రామాంజి (గుమ్మనూరు), మూడో బహుమతి విజయ్‌కుమార్‌కు లభించింది. ఫోన్ చేసి విజేతలకు సమాచారం అందజేసి ఆర్టీసీ డిపోలో బహుమతులు తీసుకెళ్లాలని సూచించారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేసేందుకు సహకరించిన దాత సురేష్ గార్మెంట్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం అందిస్తున్న బద్దేనాయక్

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని గొల్ల నరసింహులు, లలిత దంపతుల నాలుగేళ్ల కుమారుడు రామ్మూర్తి వైద్యం కోసం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ రూ.15 వేలు ఆర్థిక సాయం చేశారు. రూ.8వేల విలువ జేసే కిరాణా సరుకులు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ములకలేడు సాయినాథ్, లోకేష్, మహేష్, సాయి, తిప్పేస్వామి పాల్గొన్నారు.

ఆసరాతో అక్కచెల్లెమ్మలకు భరోసా

- ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య. చిత్రంలో పైలా, శంకరనారాయణ



హాజరైన డ్వాక్రా అక్కచెల్లెమ్మలు

కళ్యాణదుర్గం రూరల్: వైఎస్సార్ ఆసరాతో అక్కచెల్లెమ్మల జీవితాల్లో మార్పు వచ్చిందని ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, నియోజకవర్గ పరిశీలకుడు ఎంమార్సీ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. గురువారం కళ్యాణదుర్గంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో వైఎస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా 722 సంఘాలకు రూ.4,36,9100, కళ్యాణదుర్గం అర్బన్ సంఘాలకు రూ.3,92,73,000 చెక్కును అందజేశారు. రంగయ్య, శంకర్‌నారాయణ, ఎంమార్సీ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలుపుకోవాలంటే ఒక్క జగనన్నతోనే సాధ్యం అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చినప్పటి నుంచి పేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. పైలా నరసింహులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పేదల కోసం పుట్టిన పార్టీ అని, కేవలం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యుడు రాజరాం, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతమ్మ, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి షేక్ష, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, కౌన్సిలర్ పూసుల భాగ్యమ్మ, కోఆప్షన్ సభ్యులు అజ్జల్, ఎంపీడీఓ సాలమాన్, ఈఓఆర్డీ బాలాజీ, వైకేపీ ఏరియా కోర్డినేటర్ రాధారాణి, టీఎంసీ నారాయణరెడ్డి, ఏపీఎం రామూర్తి, అక్కమాంబ ఆలయ మాజీ చైర్మన్ కిరిటీ యాదవ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బిక్కి నాగలక్ష్మి, పట్టణ సమైక్య అధ్యక్షురాలు హేమ, నాయకులు రేవన్న, తిరుమల వెంకటేశులు, గోళ్ల సూరి, టైలర్ శీన, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను సీఎం చేయడమే లక్ష్యం

కంబదూరు: జగనన్నను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కళ్యాణదుర్గం సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని కురాకులపల్లి, అయ్యంపల్లి, అచ్చంపల్లి, చెన్నంపల్లి గ్రామంలో పర్యటించి, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కళ్యాణదుర్గంలో మరో మారు వైఎస్సార్ సీపీ జెండాను ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ చేరాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద సృజనాత్మక ఆకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు నీలి శంకరప్ప, వైస్ ఎంపీపీ భీమేష్, నాయకులు తిమ్మరాయుడు, చందన శివాజీ, మల్లూరి వెంకటేశులు, నారప్ప, సర్పంచ్‌లు చంద్రశేఖర్, అమర్, ఎంపీటీసీలు నాగరాజు, నారేంద్ర, మల్లేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక

కంబదూరు: మండలంలోని కురాకులపల్లిలో పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గురువారం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో టీడీపీకి చెందిన గోపాల్, ననకోట మల్లికార్జునతోపాటు మరో మూడు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరికి ఎంపీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, గ్రామ స్వరాజ్య పాలన చూసి పార్టీ పట్ల ఆకర్షితులమయ్యామని వారు తెలిపారు.



కంబదూరులో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారికి కండువా కప్పుతున్న ఎంపీ రంగయ్య



బ్రహ్మసముద్రంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

వైఎస్సార్‌సీపీతోనే గ్రామ స్వరాజ్యం

బ్రహ్మసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామస్వరాజ్యాన్ని తీసుకొచ్చారని ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. గురువారం గుండిగానిపల్లిలో గ్రామ చివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను ఆయన సర్పంచ్ సూజాతమ్మ, ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌తోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమైందన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేకర్ రెడ్డి ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, మండల కన్వీనర్ బసవరాజు, వీరశైవ లింగాయత కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, తాలుకా కురుబ సంఘం అధ్యక్షుడు దొణస్వా మి , సీనియర్ నాయకులు గంగాదరప్ప, రేవన్న, గోళ్ల సూరి, చందన శివాజీ, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి , దేవపుత్ర చంద్రశేఖర్ రెడ్డి , సర్పంచులు శెట్టిగారి మంజునాథ , ఆదినారాయణ రెడ్డి, తలారి గోవిందప్ప , ఎంపీటీసీలు బుసప్ప, నరసింహ, పీఆర్ డీఈ రాజన్న , ఎంపీడీఓ దాసానాయక్ , ఈఓఆర్డీ వెంకట్ నాయుడు, జేఈ విజయ్ కృష్ణ, ఏఓ సరిత పాల్గొన్నారు.

'సిద్ధం' విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: సిద్ధం సభ విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైఎస్సార్ సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి కోరారు. ఈ నెల 18న రాప్తాడులో జరిగే జగనన్న సిద్ధం సభకు రాయదుర్గం నుంచి ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సంక్షేమ సారథి పాలనకు మద్దతు తెలుపాలన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని 14వ వార్డు డ్రైవర్స్ కాలనీలో ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో సిద్ధం సభ విజయవంతంపై నిర్వహించిన సమావేశానికి వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లతో కలసి వారు హాజరయ్యారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు పొరాళ్ల శివకుమార్, మాధవరెడ్డి, అంపారెడ్డి, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, బండి అజయ్, నిజాముద్దీన్, ఐనాపురం మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్‌లు గోల్డ్ ఇస్మాయిల్, గంగాధర్, బషీర్ అహ్మద్, అజయ్, ఆనంద్‌రెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మీద ఆధారపడొద్దండి..

కొడుకుల మీద ఆధారపడి ముసలివాళ్లు ఎవరూ ఇబ్బందులు పడరాదని, బిడ్డల కన్నా ఎక్కువగా సాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను నమ్ముకోవాలని డ్రైవర్ కాలనీకి చెందిన పింఛన్‌దారురాలు, అవ్వ గోవిందమ్మ మాటలకు జనం ఫిదా అయ్యారు. సిద్ధం సభ జయప్రదం చేసే కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. సభకు విచ్చేసిన గోవిందమ్మ అనే వృద్ధురాలు మైక్ తీసుకుని మాట్లాడుతూ జగనన్న నుంచి ఈ రోజు మనమంతా ఇంటి వద్దనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ డబ్బులు తీసుకుంటామన్నారు. నీతి, నిజాయితీకి కట్టుబడి మనమంతా జగనన్నకు అండగా ఉండాలన్నారు.

మహిళా సంక్షేమమే జగన్ లక్ష్యం



సభకు హాజరైన డ్వాక్రా మహిళలు



మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి
- పండుగలా 'ఆసరా' సంబరాలు

రాయదుర్గం(డి హీరేహాళ్): అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే సీం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. గురువారం డి హీరేహాళ్ మండల కేంద్రం ఉన్నత పాఠశాల మైదానంలో సర్పంచ్ హెచ్. లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన 4వ విడత వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మెట్టుతో పాటు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎం.పవిత్ర, జెడ్పీటీసీ హసీనాబాను, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైకేపీ ఏసీ గంగాధర, మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సర్పంచులు, ఎంపీటీసీలతో కలసి మండలంలోని 7,039 స్వయం సహాయక సంఘాలకు రూ.5.09 కోట్లు విలువ చేసే మెగా చెక్కును ఆవిష్కరించారు. అనంతరం మెట్టు మాట్లాడారు.. మాటిస్తే మడమ తిప్పని వ్యక్తి జగనన్న అయితే .. మోసం, దగా, కుట్రలు చేసే దౌర్భాగ్యం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుదని విరుచుకుపడ్డారు. 2014 ఎన్నికల్లో డ్వాక్రా సంఘాల్లోని రుణాలన్నీ బేషరతుగా మాఫీ చేస్తానని మేనిఫెస్టోలో ప్రకటించారు. నమ్మి ఓట్లేసిన అక్క, చెల్లెమ్మలను ఎలా గొంతుకోశాడో అందరికీ తెలిసిందేనన్నారు. టీడీపీ నాయకులు చెప్పే వాగ్దానాలు నమ్మి ఏ ఒక్కరు మోసపోవద్దన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే సీఎం జగన్ గెలుపు చరిత్రాత్మక అవసరమన్నారు. అనంతరం విప్ కాపు మాట్లాడారు.. మండలంలో రోడ్ల అభివృద్ధి, శాశ్వత తాగునీటి పథకం పునరుద్ధరణ జరిగేలా కృషి చేశానన్నారు. అనంతరం ప్రొటోకాల్ పేరుతో హాజరైన టీడీపీ ఎంపీటీసీ మెండి మల్లికార్జున మాట్లాడుతూ చంద్రబాబుతోనే మహిళా సంక్షేమం సాధ్యమన్నారు. చంద్రబాబు పేరెత్తగానే చాలా మంది మహిళలు లేచి అడ్డుకున్నారు. డ్వాక్రా సంఘాలకు చంద్రబాబు ఏం ఒరగబెట్టాడో చెప్పాలని నిలదీశారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఆయనను అక్కడి నుంచి పంపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాళ్ల తిమ్మారెడ్డి, సొముల్లాపురం సుదర్శనరెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి, రవీంద్రానాథ్‌రెడ్డి, కాలూరు హనుమంతరెడ్డి, వైస్ ఎంపీపీ బళ్లారి లింగన్న, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు, వైకేపీ ఏసీ గంగాధర, ఏపీఎం వీరనారప్ప, సిబ్బంది, ఎంపీడీఓ, తహసీల్దార్, వివిధశాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు ఎంపీ పర్యటన

కళ్యాణదుర్గం రూరల్: అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఎంపీ కార్యాలయ సిబ్బంది గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం నియోజకవర్గం అన్ని శాఖల అధికారులతో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో (సరోజ కాపౌండ్) సమావేశం నిర్వహిస్తారు. అనంతరం సిద్ధం సభ విజయవంతంపై అన్ని మండలాల నాయకులతో సమావేశం నిర్వహిస్తారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

బెళుగుప్ప: బెళుగుప్ప, గుండ్లపల్లి గ్రామాల్లో భారతీయ స్టేట్ బ్యాంకు వారు నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ నాగసుబ్రమణ్యం అధ్యక్షతన ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాతా సభ్యులు అవగాహన కల్పించారు. బ్యాంక్ ఎఫ్‌ఓఎస్ మధునాయక్, క్యాషియర్ ఎర్రిస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ నేతల పాదయాత్ర ప్రారంభం



పాదయాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ గెలవాలని ఆకాంక్షిస్తూ గురువారం వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం నేతలు హొన్నూర్ దర్గా వరకు పాదయాత్ర ప్రారంభించారు. ముందుగా ప్రసిద్ధిగాంచిన హజరత్‌బీబీ జైనబ్బీ అమ్మవారి దర్గాలో పార్టీ మైనార్టీ విభాగం నేత జీఎంఎస్ షాకీర్, పట్టణ కన్వీనర్ పామిడిజాకీర్, జెండా జిలాన్‌లతో కలిసి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి చాదర్‌ను సమర్పించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన 23 కిలోమీటర్ల మేర సాగే పాదయాత్రను దర్గా వద్ద జెండా ఊపి ప్రారంభించారు. జీఎంఎస్ షాకీర్, పామిడి జాకీర్, జెండా జిలాన్, అయ్యర్‌దాదు, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్ మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు. జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలతో పేదల బతుకులు బాగుపడ్డాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024లో జరిగే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అలాగే ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అఖండ మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా, కోఆప్షన్ సభ్యులు పామిడిసలీం, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, దర్గా కమిటీ అధ్యక్షుడు హోతూరుబాషా, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్ల సలీం, పామిడి నూర్, బెలగల్ షమ్ము, శర్మాస్, శిలార్ యూసుఫ్, శర్మాస్, బాషా, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

నెరిమెట్ల గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామానికి చెందిన కురుబ రామకృష్ణ, కురుబ చిన్నపర్వతరెడ్డి, కొడికి భీమలింగ, కురుబ రమేష్, కురుబ హొన్నూర్‌స్వామి, ఉలితప్ప, పర్వతరెడ్డి తదితరులు గురువారం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి స్వగృహంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మాజీ ఎమ్మెల్యే విశ్వ కండువాలు వేసి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన, అభివృద్ధి నచ్చి తాము వైఎస్సార్‌సీపీలోకి చేరినట్లు వారు తెలిపారు. నాయకులు అయ్యప్ప, హనుమంతు, హొన్నూర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే విశ్వ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు

ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు





రాతి దూలం లాగుడు పోటీలు జరుగుతున్న దృశ్యం, పానకం బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి: మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజైన గురువారం రాతి దూలం లాగుడు పోటీలు, పాకం బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి, సర్పంచు మారుతేశ్వరి రాతిదూలం లాగుడు పోటీలు, పానకం బండ్ల ఊరేగింపు నిర్వహించారు. రాతి దూలం లాగుడు పోటీలు, పానకం బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి.

ఉత్తమ రైతులకు అవార్డులు



జిల్లా వ్యవసాయాధికారి నుంచి అవార్డు అందుకుంటున్న రాఘవేంద్రరెడ్డి, రజాక్

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లికి చెందిన రాఘవేంద్రరెడ్డి, బేలోడుకు చెందిన ట్రాక్టర్ రజాక్ ఉత్తమ రైతులుగా అవార్డులను అందుకున్నారు. దానిమ్మ పంట సాగులో రాఘవేంద్రరెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించి అధిక దిగుబడులు సాధించాడు. పది సంవత్సరాల నుంచి రజాక్ మల్బరీ సాగులో అధిక లాభాలను ఆర్జించాడు. ఇద్దరూ జిల్లా కేంద్రంలో జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం గుర్తు తెలియని వాహనం ఢీకొని దాసరి రాజు (35) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. పట్టణంలోని దేవీరమ్మ కాలనీకి చెందిన దాసరి రాజు మిక్సీలు రిపేరీ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ద్విచక్రవాహనంపై అనంతపురం వెళ్లి తిరిగి వస్తుండగా కళ్యాణదుర్గంలోని రైల్వే స్టేషన్ సమీపంలో వెనుకవైపు నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతిడికి భార్య రామాంజినమ్మ, కొడుకు, కూతురు ఉన్నారు.


ఈదురుగాలులకు నేలవాలిన బీర పంట

బెళుగుప్ప: నక్కలపల్లిలో ఈదురుగాలులకు బీర పంట నేలకూలింది. బాధిత రైతు వివరాల మేరకు... గ్రామానికి చెందిన రైతు బి. శ్రీనివాసరెడ్డి నాలుగెకరాల్లో బీర పంట సాగు చేశాడు. బుధవారం రాత్రి ఈదుగు గాలులకు పందిరి కూలడంతో పంట నేలకూలింది. ఘటనలో రూ.4 లక్షల వరకూ నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. హెచ్ఓ కృష్ణతేజ, సచివాలయ వీహెచ్ఏ అఖిల తోటను పరిశీలించి వివరాలను నమోదు చేశారు. పంట నష్టంపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను పంపుతామని హెచ్ఓ పేర్కొన్నారు.



నేలవాలిన బీర తోటను చూపుతున్న రైతు శ్రీనివాసరెడ్డి

జగనన్న కాలనీలో 'గృహ ప్రవేశాల సందడి'



ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారురాలు లక్ష్మీదేవి, కుటుంబ సభ్యులు

కూడేరు: మండల కేంద్రంలో కేజీబీవీ దగ్గర ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో గురువారం గృహ ప్రవేశాల సందడి నెలకొంది. ఈ కాలనీలో ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇంటి స్థలం ఇచ్చి ఇళ్ల నిర్మిస్తోంది. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న పలువురు లబ్ధిదారులు గురువారం మంచి రోజు కావడంతో గృహ ప్రవేశం చేశారు. సొంతింటి కల నెరవేరడంతో ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చలవతోనే తమకు సొంతింటి భాగ్యం కల్గిందని లబ్ధిదారులు పేర్కొన్నారు.

రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి

గుమ్మఘట్ట: రేషన్ సరుకులను సక్రమంగా అందించాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్ఏలు తప్పనిసరిగా అందుబాటులో ఉండి లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

'దుర్గంలో అమిలినేనిని ఎవరూ నమ్మరు'

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలో అమిలినేని సురేంద్రబాబును టీడీపీ నాయకులు, కార్యకర్తలు నమ్మే పరిస్థితి లేదని టీడీపీ నాయకులు అన్నారు. రెండు రోజుల క్రితం అమిలినేని సురేంద్రబాబుకు టికెట్ ఖరారు అయ్యిందంటూ అధిష్ఠానం చెప్పిందని పార్టీ ఇళ్లు, కార్యాలయం కోసం భూమిపూజ చేయడంపై టీడీపీ నాయకులు మండిపడ్డారు. పార్టీ రూరల్‌మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ పాపంపల్లి రామాంజనేయులు, శెట్టూరు మాజీ మండల కన్వీనర్ గురుప్రసాద్, మాజీ లిడ్క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి తదితరులు పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో ప్రజారాజ్యంలో టికెట్ కేటాయిస్తే అక్కడికి వెళ్లాడని, ఇలా ఏ పార్టీ టికెట్ కేటాయిస్తామని చెప్తే.. ఆ పార్టీలోకి వెళ్లే వ్యక్తిని టీడీపీ నాయకులు, కార్యకర్తలు నమ్మరన్నారు. వంద కోట్లు పార్టీ ఫండ్ ఇచ్చామని, చంద్రబాబే తమ పేరును ఖరారు చేశారని అమిలినేని కుమారుడు చెప్పడం సరికాదన్నారు. టికెట్ ఎవ్వరికివ్వాలో చంద్రబాబుకు తెలుసునని, అనవసరంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలను మభ్య పెట్టడం మానుకోవాలని సూచించారు.